టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం | 08 అక్టోబర్ | 2024 | సంపుటి | 16 సంచిక | 66 పేజీలు | 08 | వెల 6

చెరువులను, మూసీని కాపాడొద్దా?

- మాది గడీల పాలన కాదు
- తలుపులు తెలిచే ఉంచాం రండి.. ఏం చేద్దామో చెప్పండి
- తప్పుడు ప్రచారం చేయొద్దు
- హైడ్రాపై బీఆర్ఎస్ నేతలకు డిప్యూటీ సీఎం భట్టి సూచన

టైమ్స్ ఆఫ్ వార్త హైదరాబాద్

చెరువులను, మూసీని కాపాడి భవిష్యత్ తరాలకు హైదరాబాద్‌ను సురక్షిత నగరంగా అందించొద్దా? అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. హైడ్రా, మూసీ రివర్వ్యాలీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు అపోహలు సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం, పాలనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ ప్రభుత్వం గడీల పాలన చేయడం లేదనీ, తలుపులు తెరిచే ఉన్నాయని తెలిపారు. నదీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇండ్లను తొలగిస్తే వారికుండే బాధ ప్రభుత్వానికి తెలుసని స్పష్టం చేశారు. వారికి న్యాయం చేసి తీరుతామని తెలిపారు. ప్రతిపక్షాలు అలాంటి వారికి ఏం చేయాలో ఏదైనా సలహాలిస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సూచనలు చేసే వారందరినీ ఆహ్వానిస్తున్నామనీ, తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. బ్రిటన్, జపాన్ తదితర దేశాల్లో నదులను ఏ విధంగా తీర్చిదిద్దుకున్నారో పైట్స్ ద్వారా ప్రదర్శించి వివరించారు. అదే విధంగా 2014 నుంచి 2023 వరకు హైదరాబాద్‌లో చెరువులు పూర్తిగా, పాక్షికంగా ఏ విధంగా కబ్జా అయ్యాయో పైట్స్ ప్రదర్శించారు. వీటిని కాపాడుకోకుంటే భవిష్యత్తులో హైదరాబాద్‌కు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు ప్రమాదంతో కూడిన నగరాన్ని ఇవ్వడం భావ్యం కాదని ప్రభుత్వం పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తున్నదని తెలిపారు. మూసీ పునరుద్ధరణ ఎలా చేయాలో అధ్యయనం చేసేందుకు మాత్రమే కమిటీ వేసినట్టు తెలిపారు. ఆ ప్రాజెక్టుకు రూ.1.50 లక్షల కోట్లు ఎలా ఖర్చవుతాయంటూ ప్రశ్నిస్తున్నారనీ, ఇంకా అంచనాలే వేయ లేదని కొట్టిపారేశారు. సబర్మతీ పునరుద్ధరణకు మద్దతుగా నిలిచిన వారు మూసీ పునరుద్ధరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని

మిగతా 5లో

రెండేళ్లలో నక్సల్స్ ఏరివేత

- మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులు
- నిర్వాసితుల శాశ్వత పరిష్కారం చేపట్టాలి
- ఎనిమిది కోట్ల మందికి కనీస సౌకర్యాల్లేకుండా
- చేయడం మానవ హక్కుల ఉల్లంఘనే

న్యూఢిల్లీ

దేశంలో మావోయిస్టుల ప్రభావం తగ్గిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం నాడిక్కడ విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల హోం మంత్రుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టుల ప్రభావం అతిపెద్ద అడ్డంకి మాత్రమే కాదనీ, మానవాళికి శత్రువని అన్నారు. దాదాపు ఎనిమిది కోట్ల మందికి కనీస సౌకర్యాల్లేకుండా చేయడం మానవ హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలతో వేలాది మంది అమాయక గిరిజనులు చనిపోయారని, ఈ కారణంగా ఈ ప్రాంతాల్లో అభివృద్ధి ఆగిపోయిందని తెలిపారు. మావోయిస్టుల ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించడానికి, ఈ ముప్పును శాశ్వతంగా తొలగించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. 2026 ఏప్రిల్ నాటికి ప్రజల సమిష్టి బలంతో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసికట్టుగా పని చేసి మావోయిస్టుల ముప్పును పూర్తిగా నిర్మూలించాయని ప్రకటించగలమని అన్నారు. ఇది ఒక్కసారి సాధిస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని తెలిపారు. మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభివృద్ధి, మావోయిస్టుల వ్యతిరేక కార్యకలాపాల పురోగతిని కనీసం నెలకోసారి సమీక్షించాలని కోరారు. కనీసం 15 రోజులకు ఒకసారి ఇటువంటి సమీక్షలు నిర్వహించాలని పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ)లకు సూచించారు. 2004-2014తో పోల్చితే, దేశంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు 53 శాతం తగ్గాయని, 7,700 ఘటనలు నమోదయ్యాయని అన్నారు. ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయని, హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసు స్టేషన్ల సంఖ్య 465 నుంచి 1718 తగ్గిందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ సీఎం, హోం మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతో పాటు కేంద్ర మంత్రులు జెపి నడ్డా, నిత్యనంద్ రాయ్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోం మంత్రులు, డీజీపీలు, కేంద్ర బలగాల చీఫ్‌లు పాల్గొన్నారు.

తెలంగాణలో 23జిల్లాలకు ఎల్లో అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం బలహీనపడింది. ఆగ్నేయ అరేబియా సముద్రం నుండి కేరళ ,దక్షిణ కర్నాటక మీదుగా రాయలసీమ వరకూ సముద్ర మట్టానికి 0.9కి.మి ఎత్తులో కొనసాగిన ద్రోణి బలహీనపడింది. తూర్పు ఆగ్నేయ దిశల నుంచి కింది స్థాయిలో గాలులు తెలంగాణ రాష్ట్రంవైపునకు వీస్తున్నాయి.వీటి ప్రభావంతో రాగల 24గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు ,మెరుపులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళవారం 23జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ , నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ , పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్ , హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చెల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ ,కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

రేవంత్ సృష్టించిన భయంతో ఆదాయం తగ్గింది

రిజిస్ట్రేషన్లు, రియల్ ఎస్టేట్ పడిపోయాయి

తెలంగాణను ఏం చేద్దామనుకుంటున్నారు : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త హైదరాబాద్

తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవడం చేతగాక సీఎం రేవంత్‌రెడ్డి సామాన్యులపైకి బుల్డోజర్లు పంపి భయాన్ని సృష్టించడంతో రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పనిమంతుడు పందిరేస్తే పిల్లి తోక తగిలి కూలిందన్నట్లు సీఎం తీరు ఉందంటూ ఆయన ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. హైడ్రా హైరానాతో రెండు నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్, రిజిస్ట్రేషన్లు పడిపోయి సర్కారు ఆదాయం తగ్గిపోయిందన్నారు. కొత్తగా ఆదాయం సృష్టించకపోయినా ఉన్నది ఊడగొడుతూ ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కృత్రిమ రియల్ బూమ్‌కోసం ఆలోచిస్తున్నారని, సామాన్యుల ద్వారా కొనుగోలు, అమ్మకాలు లేకుంటే ఆదాయం ఎలా పెరుగుతుందని ఆయన రేవంత్‌ను ప్రశ్నించారు.

రుణమాఫీ పూర్తి కాగానే రైతు భరోసా

- 95 అర్జీలను స్వీకరించిన మంత్రి
- గ్రూప్ 4 అభ్యర్థులకు తీపి కబురు అందిస్తాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త హైదరాబాద్

హామీలను అమలు చేయడంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, తమలాంటి ప్రభుత్వం వేరే రాష్ట్రంలో ఎక్కడైనా ఉంటే చూపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సవాల్ విసిరారు. అధికారం కోల్పోయిన బాధ ఒకరిదైతే, అధికారంలోకి రావాలన్న బాధ ఇంకోకరిదని మంత్రి తుమ్మల ఎద్దేవా చేశారు. తాము నిత్యం రైతుల్లోనే తిరుగుతున్నామని, ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ కూడా అని ఆయన బిఆర్ఎస్, బిజెపి నాయకులను ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే మంత్రి తుమ్మల రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించారు. రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాగానే రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో వేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దసరా తర్వాత రూ.2 లక్షల పైబడి రుణమాఫీ ఉన్న లబ్ధిదారుల గురించి సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికీ 22 లక్షల మందికి రైతు రుణమాఫీ చేశామని, ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. అధికారంలోకి రావాలనుకునే వాళ్లు, అధికారం పోయిన వాళ్లకే ఎక్కువ ఆందోళన ఉందన్నారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీ హామీ అమలు కాలేదని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. మోడీకి రాష్ట్రంలో రూ.18 వేల కోట్ల రుణమాఫీ కనిపించకం లేదా అని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ చేశారా అని మంత్రి తుమ్మల ప్రశ్నించారు.

95 అర్జీలను స్వీకరించిన మంత్రి

గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకువచ్చింది అని మంత్రి తుమ్మల మండిపడ్డారు. అలాంటి పరిస్థితుల్లో కూడా వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం ఇవ్వని రైతుబంధును కూడా ఇచ్చామన్నారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక కూడా ఎంఎస్పీ పెంపును కేంద్రం పట్టించుకోలేదని మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, బిజెపి మీరు చేసిన రైతు వ్యతిరేక చర్యలు మర్చిపోయారా? అని మంత్రి తుమ్మల ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలవి బూటకపు మాటలని ఆయన మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించి బిఆర్ఎస్ నాయకులు ప్రమంచాన్ని మోసం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రరభాస్తుల స్వీకరణలో భాగంగా 95 అర్జీలను మంత్రి స్వీకరించారు. ఈ అర్జీల్లో భూ సమస్యలు, ఉద్యోగాలు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, పలు సమస్యలపై వినతి పత్రాలు వచ్చాయని మంత్రి తెలిపారు. కొన్ని సమస్యలను వెంటనే కలెక్టర్‌లతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని మంత్రి బాధితులకు హామీనిచ్చారు. గాంధీభవన్‌కు వస్తే తమ సమస్యలు తీరుతాయని ప్రజలు వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఒక అరుదైనమైన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రభుత్వం ఒక వైపు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటూనే, మరోవైపు గాంధీ భవన్‌లో మంత్రులతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషించదగ్గ విషయమని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువుగా, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు.

వరద నష్టం పనులకు

రూ.11,713.49 కోట్లు ఇవ్వండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి
- కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ

తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713.49 కోట్లను సత్వరమే విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడిక్కడ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి వివిధ అంశాలపై వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 8 వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. దీంతో 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగజీవాలు మృత్యువాత పడ్డాయని తెలిపారు. 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టంతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులను తామే వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ. 5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు 25 లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి భారీ వర్షాలు, వరదలకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30న నివేదిక సమర్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి అమిత్‌షాను కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎన్‌డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణ కేంద్రం రూ.416.80 కోట్లను విడుదల చేసిందని, వీటిని పునరుద్ధరణ, మరమ్మతులకు విడుదల చేసే నిధులతో ముడిపెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

ఆ మూడు జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉందంటూ రాష్ట్ర భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండచాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్, జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధులో కేంద్రం వాటా 60 శాతం నాలుగేండ్లుగా పెండింగ్‌లో ఉందని, మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు.

మిగతా 2లో

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

2

మంగళవారం 08 అక్టోబర్ 2024

నరేష్ రెడ్డి కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మరిపెడ మండలంలోని పురుషోత్తంగూడెంలో రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటించారు.ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నరేష్ రెడ్డి అకాల మరణం నన్ను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు.అడపడుచులను ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం ఆయనదన్నారు. అదేవిధంగా వివిధ పార్టీల్లో పని చేసినప్పటికీ గొప్ప నాయకుడిగా పేరొందిన నరేష్ రెడ్డి మృతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువ లేనివని కొనియాడారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ప్రభుత్వ విప్ దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ తదితరులున్నారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి పత్రం ఇచ్చిన ఆర్టిఐ కమిటీ

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:

హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సోమవారం ఆర్టిఐ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1)ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ఈ సందర్భగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర ప్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, అక్కెళ్ల పవన్ కళ్యాణ్, అక్కెళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ తీసుకొస్తున్న వక్ఫ్‌బోర్డు బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా

- గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన ఎంఐఎం నాయకుడిని గెలిపించుకోవాలి
- నిజామాబాద్ బహిరంగ సభలో ఎంఐఎం పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మోదీ ప్రభుత్వం మైనారిటీలపై చట్టాలు తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హైదరాబాద్ ఎంపీ ఒవైసీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. దేశంలోని 90 శాతం మసీదులకు ఎలాంటి యాజమాన్యాన్ని రుజువు చేసే పత్రాలు లేవని తెలిపారు. వక్ఫ్ బిల్లు సవరణ బిల్లు చట్టంగా మారితే మసీదులు, ఇతర ముస్లిం మతస్థులకు లక్ష్యంటారని ఆరోపించారు. ఒక్కసారి ముస్లింలు ఒక స్థలాన్ని ప్రార్థన స్థలంగా ఉపయోగించడం ప్రారంభిస్తే.. ఆ స్థలం శాశ్వతంగా ముస్లింల ఆస్తిగా మారుతుందని.. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఆ నిబంధనను మారుస్తుందని వెల్లడించారు. యువతలో మార్పు రావాలని పిలుపు నిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన నాయకుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. తద్వారా మన సమస్యలపై గొంతెత్తి పోరాడడానికి వీలుగా ఉంటుందన్నారు.

పాలస్తీనాపై జరుగుతున్న దాడులపై ఖండన..

పాలస్తీనాపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 40 వేలకు పైగా కుటుంబాలు మృత్యువాత పడ్డాయి వాపోయారు. సంఘర్షణ పైగా పాలస్తీనా పై దాడులు జరుగుతున్న పట్టించుకోవ డంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఘనస్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మార్కెటింగ్ డైరెక్టర్ కు ఘన స్వాగతం లభించింది. మాక్లూర్ గ్రామానికి చెందిన సాయినేన వెంటటేశ్వర్ రావు నిజామాబాద్ మార్కెటింగ్ డైరెక్టర్ గా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.ఆయన మాక్లూర్ ఎంపీపీనీగా పదవిచేసి,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులుగా కొనసాగుచున్నారు. నిజామాబాద్ మార్కెటింగ్ డైరెక్టర్ గా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి, స్వంత గ్రామం మాక్లూర్ కు రాగా ,గ్రామస్తులు, మండల కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. మాక్లూర్ గ్రామ స్వాగత తోరణం నుండి, వీధులగుండా, డీజే పాటలతో భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్ టి, ఎస్సి టీసీ మండల అధ్యక్షులు, మండల వివిధగ్రామాల మాజీ సర్పంచులు, మండల యువజన నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని డాక్టర్ స్వరులత మేడం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బందిని అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు మరియమ్మ భాగ్యమ్మ లూర్దు శౌరీ ముఖ్య అతిథులుగా డాక్టర్ జ్రీకి వేడుక పాల్గొని ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించినారు.

బాల్కా సుమన్ చెన్నూరుకు చేసినది శూన్యం

ఎమ్మెల్యే వివేక్ పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించం

కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గత ఐదు సంవత్సరాలలో నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, హంగు ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని పట్టణ కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. సోమవారం పట్టణ పైన్ కుల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై అసవసరపు ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమికొడతారని సృష్టం చేశారు. ప్రతివారం నియోజకవర్గంలో ఏదో ఒకరోజు ఉదయం వాకింగ్ పేరుతో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని, దానిని చూసి జీరించుకోలేక బాల్క సుమన్ ఆయనపై అసవసరపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని చెన్నూరు నుంచి అనే ఇసుక మాఫియా పేరుతో హైదరాబాద్ కు వేలాది లారీలను పంపించి, వేల కోట్ల రూపాయలు దండుకున్న ఘనత మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ది తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు తిరస్కరించినప్పటికీ బాల్క సుమన్ కు బుద్ధి రాలేదన్నారు. రాబోయే రోజుల్లో చెన్నూరు ప్రాంతంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని, నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తూ సుమన్ ఐదేళ్ల పాలన కొనసాగించారని విమర్శించారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణ మార్కెట్లో ప్రాంతంలో సైతం రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఐదేళ్లు కాలయాపన చేస్తూ కనీసం రోడ్డు సైతం వేయించని అసమర్థ నాయకుడు సుమన్ అని ఎద్దేవా చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి సమస్యను వివరించడంతో వెంటనే రోడ్డు నిర్మాణం చేయించి, సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామని ముత్తయ్య, బంది శంకర్, గుర్ల శ్రీనివాస్, సట్ల సంతోష్, రాచర్ల గణేశ్, రాయిబాబర్తి కిరణ్, కొత్తపల్లి రాయమల్లు, నీరటి వెంకటేష్, బియ్యాని రవికిరణ్, విప్పకుర్తి శశిధర్, జీర వేణుగోపాల్ రావు, తూముల శ్రీనివాస్, రాదారపు రాంబాబు, కొమ్మల వినయ్, జీవన్, డి అజయ్, కూకట్ల తిరుపతి, షాహిద్, డి రాజేష్, మహేరాజుల సంపత్, నల్లవ లింగన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

శంకుస్థాపన నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి

తుంగతుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు తలకమళ్ళ రవికుమార్

టైమ్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గంలో ఈనెల 11వ తారీఖున తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు వినతి పత్రం అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు ఈ సందర్భగా బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం విద్యా, వైద్య, రవాణా రంగాలలో ఇలా అన్ని వెనకబాటుకి గురి అయిందని ఏన్ని ప్రభుత్వాలు మారినా తుంగతుర్తి తలరాత మారదు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిందని దానిని స్థానిక ఎమ్మెల్యే మందుల శామ్యూల్ తుంగతుర్తి మండలంలో ప్రభుత్వ భూమి లేదా అనే సాకుతో తొండ, తిరుమలగిరిలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని కరివిలాల కొత్తగూడెం గ్రామంలో 365 జాతీయ రహదారి ఆనుకొని 20 నుండి 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ విషయంపై తమరు జోక్యం చేసుకొని తుంగతుర్తి ప్రాంతాని అన్నాయం జరగకుండా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరమని తెలిపారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరు మల్లేష్, కొండగడపుల వెంకటేష్, తడక మళ్ళ మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతిని కాపాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం

మండల కార్యదర్శి జి. కృష్ణ

టైమ్ ఆఫ్ వార్త - కాకతీ పల్లి

వామపక్ష పార్టీల పిలుపు మేరకు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా బాలానగర్‌లో వై జంక్షన్ వద్ద నేడు నిర్వహించిన ప్రపంచ శాంతి సా కాపాడాలి, అని జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం, సీపీఎం మండల కార్యదర్శి జి.కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు బిఎన్ సుదర్శన్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధ్యక్షతగా బలాపురం రాజశేఖర్ వహించారు. ఈ సభలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదం, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ వాతావరణాన్ని సృష్టించి తన ఆయుధాలను యధేచ్ఛగా అమ్ముకోవటం కోసం అమాయకపు ప్రజల ప్రాణాలను బలితీసుకోవటం క్షమించరాని నేరం అని తెలిపారు. అలాగే పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న దెరుదు, మొదురు సంఘటనను ఉపయోగించుకొని ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకొనేటట్లు ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత్యంతేశాలను యుద్ధం ద్వారా అణచివేసి యుద్ధాన్ని పెత్తనం చెలాయించటం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ వ్యాప్తితంగా ప్రజలు ఖండించాలని, శాంతిని కాపాడాలని, అమెరికా యుద్ధోన్మాదాన్ని పూర్తి స్థాయిలో మోడీ ప్రభుత్వం మద్దతు తెల్పుదాన్ని ఖండించారు . వెంటనే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని, దీని కోసం ప్రపంచ దేశాలన్నీ ప్రయత్నించాలని కోరారు. యుద్ధాల వల్ల ప్రపంచశాంతి కరువవుతుందని, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, డీజల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వాటిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సామాన్య ప్రజానీకం జీవితాలను కాపాడాలని తెలిపారు. మన దేశ ప్రధాన మంత్రి పాలస్తీనా కు మద్దతు గా నిలబడలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.శంకర్, నెన్నకేశవులు, ధర్మారావు, కృష్ణ నాయక్,వి. శంకర్,చంద్రశేఖర్, సీపీఐ నాయకులు మనోజ్ చారి, చంద్రమ్మ, లక్ష్మి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అమ్మ వారిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం శంభు రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన గణేష్ మెడికల్ ప్రారంభించిన పోచారం శంభు రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మెడికల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మెడికల్ ను ప్రారంభించిన పోచారం శంభు రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కానుల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా మెడికల్ యాజమాన్యం చిరుల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియచేసిన పోచారం భాస్కర్ రెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాదర్, పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలు శుభకార్యాలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కానుల బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి బాన్సువాడ పట్టణ శివారులోని ఎన్ఎంఎల్ గార్డెన్లో బుదిమి మాజీ సొసైటీ చైర్మన్ శ్రీ పిట్ల శ్రీధర్ మనుమడు చిరంజీవి మహేన్ త్రినేత్ రాజ్, సోరరుడి కుమారుడు మనస్వీ రాజ్‌ల శేశాభంరన మహెత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యంలో ప్రజాప్రతిని ధులు నియోజకవర్గం నాయకులు, మునిసల్ చైర్మన్ జంగం గంగాధర్, అంజిరెడ్డి ,మోహన్ నాయక్, నార్ల సురేష్ ,కృపాకెర్ర, ఏజాజ్, గంగుల గంగారాం, బోర్గం శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో పాల్గొన్న పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గాంధారి నూతనమార్కెట్ కమిటీ చైర్మన్ బందారి పరమేష్ నా క్షాస్మీట్ చిన్నమని మిత్రుడి ప్రమాణ స్వీకారానికి శ్రీ మదన్మోహన్ (ఎల్లారెడ్డి ఎమ్మెల్యే), జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కార్‌తో కలిసి పాల్గొన్న పెద్దపట్లోలదేవేందర్ రెడ్డి (మలిదశ ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ చీఫ్ అడ్వైజర్) గాంధారి నూతన మార్కెట్కు బిటర్చైర్మన్ ఎన్నికైనన స్నేహితుడు మార్కెట్ కమిటీ చైర్మన్గా రాజకీయంగా అంచలంచలు ఎదగడం తాను గర్వించదగ్గ విషయమని నాక్షాస్మీట్ నుసేనుమార్కెట్ కమిటీ చైర్మన్గా చూడడం చాలా సంతోషించే దగ్గ విషయం అనంతరం మదన్మోహన్ (ఎల్లారెడ్డి ఎమ్మెల్యే), మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపీని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. తదనంతరం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా (నేరెళ్ల తండాలో పిఎసిసిఎన్ గోదాం నిర్మాణానికిభూమిపూజ)కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది సిఆయపల్లి గ్రామంలో బీరప్ప కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మార్కెట్ కమిటీతో కలిసి పెద్ద పట్లోల దేవేందర్ రెడ్డి (మలిదశ ఉద్యమ ఫోరంబాన్సువాడ డివిజన్ చీఫ్అడ్వైజర్), పటాన్ అంజద్ ఖాన్ ,గాంధారి మాజీ సర్పంచ్ సంతోష్ ,మాజీ ఎంపిటిసి బాల్రాజ్ , గుజ్జరి రంజిత్ కుమార్,ఇతరులతో కలిసి పాల్గొనడం జరిగింది.

దండి స్వామిజీ ఆధ్వర్యంలో మహా చండి హెూమం

ఘనంగా నవరాత్రి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని కోట దుర్గమ్మ ఆలయంలో 5వ రోజు నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి ఉత్సవాలకు బాన్సువాడ దండి పీఠాధిపతి దండి సురర్యన స్వామిజీ పాల్గొన్నారు. కులకరి అరుణ్ కుమార్, కులకరి విశ్వంభర రావ్ అర్చకత్వంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేసారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు, సూతన వస్త్రం, తీర్థప్రసాదాల వితరణ గావించారు. అలాగే లలిత సహస్రనామ పారాయణం గావించారు. దండి సురర్యన స్వామిజీ పర్యవేక్షణ లో వేద పండితుల మంత్రోత్చరణలతో 25 మంది జంటలతో మహా చండి హెూమం నిర్వహించారు. మధ్యాన్నం అన్న దాత బిందు ఇట్టి సెంటర్ యజమాని వెంకటేశం సముక్తంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు అమ్మవారు చండి అవతారంలో దర్శనమిచ్చారు. అనంత భక్తకోటికి సురర్యన దండి స్వామిజీ వైద భక్తి, ఆలయ ప్రాశస్త్యం గురించి ప్రవచనం చేశారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోనే కనీవినీ ఎరుగని రీతిలో దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బాన్సువాడ నలుమూలల నుండి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశాయి పేటలో అష్టాదశక్తి పీఠాల ప్రతిష్టాపన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

దేశాయిపేట దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో అష్టదశ శక్తి పీఠాలు ఒకే మండపంలో ఏర్పాటు చేశారు. భారతదేశంలో 18 దశ శక్తి పీఠాలు ఉండగా వాటిని దర్శించుకోలేని రుసోదేలకు ఈ దేశాయిపేట 20 లక్ష రూపాయులు వెచ్చించి అష్టదశ శక్తి పీఠాలు ప్రతిష్ఠించారు. దుర్గ భవాని కమిటీ ఏర్పాటై 25 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భగా అందరికీ అష్టదశ శక్తి పీఠాలను దర్శించుకోవడానికి అమ్మవార్లకు ఒకే మండపంలో ఏర్పాటు చేయడం పట్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఈ మండ పాల్లో కొలువుదీరిన శక్తి పీఠాలు దర్శించుకోవడానికి తరలివస్తున్నారు.

ఒక క్వింటల్ పసుపు కొమ్ములతో భవాని మాతకు అభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మొట్టమొదటి దుర్గామాత మండపమైనటువంటి పెద్ద హనుమాన్ మందిర్ దుర్గామాత మండపంలో సోమవారం ఒక క్వింటల్ పసుపు కొమ్ములతో అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం చేసి పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం ప్రతినిధులు, అమ్మవార భక్తులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

రామయంపేటలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట మండలం

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నేడు రామాయంపేట పట్టణానికి బీ సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గందిమల్ల ఆనంద్ గౌడ్ ఏర్పాటు పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భగా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నేత్రృత్వంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం ముందడుగు వేయడానికి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక యుద్ధం నడుస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో సామాన్యుడికి సైతం కనీస అవసరాలను అందించే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ అని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు రిజిస్టర్ చేసుకోవాలని తద్వారా దేశ సమగ్రత సార్వభౌమత్వానికి మీరు కూడా వారధులుగా నిలుస్తారని ఆయన అన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

3

మంగళవారం 08 అక్టోబర్ 2024

ఆరోగ్య కేంద్రంలో ఘనంగా మినీ బతుకమ్మ ఉత్సవాలు

రావులపల్లి పి హెచ్‌సి డాక్టర్ లింగమూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం లోని వెంపటి ఆరోగ్య కేంద్రంలో గౌరమ్మ వేడుకలు, తెలంగాణలో ప్రకృతిని దైవంగా పూజించే సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన ఆనవాయితీలో భాగంగా తీరొక్క రంగు పువ్వులతో బతుకమ్మను పూజించి కోలాటం ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మనీష్ తలస్నుమ్, పి హెచ్ ఎన్ ,టి కె ఆర్ లక్ష్మి, ఫార్మాసిస్ట్ సోభారాణి, హెచ్ ఎన్ (ఎఫ్) రజాల్ బి, హెచ్ ఎన్ (ఎఫ్) కె ఉపేంద్ర, హెచ్ ఎ(ఎం) జి సోమయ్య, హెచ్ ఎ(ఎం) ఎల్ యూదగిరి, ఎల్ డి.కమ్ సనీష్ కుమార్, జెఆర్ ఏ ఎన్ ఎన్ టి సామ్ సన్, ఏ ఎన్ ఎమ్స్, ఆశ వర్కర్లు , సిబ్బంది ఆరోగ్య కేంద్రం వద్ద గ్రామ మహిళలు బతుకమ్మ పండుగలను భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో తరోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

రైతులకు నిరుపయోగంగా మారిన రైతు వేదికలు

వేల కోట్ల రూపాయలు రైతు వేదికల పేరిట దుర్వినియోగ పాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (సోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని నిరుపయోగంగా మారిన వేదికలు తెలంగాణ రాష్ట్రం లోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు వేదికలు రైతులకు ఏమాత్రం ఉపయోగ దాయకంగా లేవు. ఈ రైతు వేదిక ల నిర్మాణానికి గత ప్రభుత్వం వేలకోట్లు రూపాయలను వెచ్చించి నిర్మించిన కానీ నిరుపయోగంగా ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా తుంగతుర్తి లోని రైతు వేదికలో ప్రతిరోజు మేకలు , పశువులు ఇతర మూగ జీవాలకు ఆవాసంగా మారింది. కొన్ని రైతు వేదికలు అసంపూర్తి నిర్మాణాలతో సరైన ఫర్నిచర్ లేక చాలా ఇబ్బందికి గురయ్యే పరిస్థితి ఉన్నది. తుంగతుర్తి లోని రైతు వేదిక చుట్టూ కాంపౌండ్

వాల్, గేటు లేక రాత్రి సమయాలలో కొంతమంది ఆకతాయిలు మద్యం బాటిళ్లు స్వీకరించే పరిస్థితి కనిపిస్తుంది. అందువలన ఈ రైతు వేదికలో ఎక్కడ చూసినా చుట్టూ మద్యం బాటిళ్లు కనిపిస్తున్నాయి. కొత్తగా నిర్మించిన ఇల్లు సీలింగ్ ఫ్యాన్లను కూడా కొంతమంది దొంగిలించారని రైతులు వాపోతున్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం అయినా తగిన చర్య తీసుకుని ఈ రైతు వేదికలు రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

ప్రజల సంక్షేమం కాలనీల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..

- రూ.3 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన
- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూ.3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కాలనీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, ప్రజల సౌకర్యార్థం రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల అంచనావ్యయం తో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి

చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా అల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి తాయశక్తులా కృషి చేస్తానని అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇబ్రహీం, రాంకీ పెరల్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

వివిధ అలంకరణలో అమ్మవారు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామంలోని ఎన్ఎస్పి కోర్టర్స్ లో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యం లో శ్రీ కోట మైసమ్మ తల్లి దీవనల తో, అంగరంగ వైభవంగా అమ్మవారు మహ చండీ అవతారంలో భక్తులకు దర్శన మిస్తున్నారు. రామాలయంలోఅమ్మవారు శ్రీ మహా గౌరీ దేవి అలంకరణ రూపంలో భక్తులకుఅమ్మవారు దర్శనమి స్తున్నారు. కనకదుర్గమ్మ పుణ్య క్షేత్రంలో శ్రీ

మహా చండీ దేవిగా రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తున్నారు.

2లక్షల రైతు రుణమాఫీ షరతులు లేకుండా వర్తింపజేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - హెచ్టుపుల్ రిపోర్టర్ గజం ప్రవీణ్

రెండు లక్షల రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు నిబంధనలు లేకుండా రైతులందరికీ వర్తింప చేయాలని రేషన్ కార్డు కుటుంబ సభ్యులు ఎలాంటి లింకులు పెట్టవద్దని తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నటువంటి 2 లక్షల రైతు రుణమాఫీ కనీసం 50 శాతం మంది రైతులకు కూడా లాభం చేకూరలేదని మాఫీ అయిన రుణం కూడా బ్యాంకులు జమ చేసుకున్నాయి తప్ప రైతులకు ఇవ్వలేదని కుటుంబంలో రుణం ఎంతమంది తీసుకున్న సరే వారందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నాము. రైతు బందుకు బదులు రైతుకు భరోసా రైతు సాయం ఎకరానికి 15000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ దానిని అమలు చేయకుం లేదని తక్షణమే రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేస్తున్నాము కౌలు రైతులను పట్టించుకుంటామని అధికారంలోకి రాకముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి నేడు కౌలు రైతుల ఊసే ఎత్తడం లేదని ఎన్నికల్లో కౌలు

రైతులకు ఏ విధంగానైతే సాయం చేస్తామని చెప్పారు దానిని తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీరామ మందిరం భవాని మండపాన్ని సతీసమేతంగా కలిసి దర్శించుకున్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ రామ కాలనీ లోని రామాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5 వ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అమ్మ వారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు,రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు. ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

పుట్టపాకలో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్ట్ గజం ప్రవీణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోనిపుట్టపాక గ్రామంలో గాంధీ పార్క్ వద్ద నిర్వహిస్తున్నటువంటి శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనం ఇచ్చారు. అన్నపూర్ణా దేవి అవతారంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారట నిర్వహించిన కార్యక్రమంలో జక్కిలి అయిలయ్య యాదవ్. దోనూరి జైపాల్ రెడ్డి. సోమలుమహావరెడ్డి. భద్రగోని సరోంచా.ఏపూరి సతీష్, గజం సత్యనారాయణ. కెనరా బ్యాంకు మేనేజర్ వంశీకృష్ణ,పుట్టపాక గ్రామ కార్యదర్శి మెరుగు సత్యం.జక్కిలి విజ్ఞం. యాదవ్.దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు జెల్లా మార్కుండేయ. చెన్నోజు శేఖర్ చారి. గాజుల వెంకటయ్య ,పెంబల్ల కృష్ణ?. కొత్త విజయ్. దేవ ప్రవీణ్ రెడ్డి. బట్టు విజయకుమార్. కొత్త లింగస్వామి. గజం ప్రభు.కర్నాటి అరవింద్. జోకు శ్రీకాంత్. పొనుగంటి గోపి. భాతరాజు లక్ష్మణ్. రావిరాల సత్యనారాయణ.బాతరాజు లింగయ్య. గూడ పవన్. తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంనకు 55లక్షలు విరాళం

శ్రీ పట్టణ విరాళం అందించిన ఎమ్మెల్యే కృపా రావు అప్త మిత్రుడు యలమంచిలి రాధకృష్ణ థూన్నీ లక్ష్మీ దంపతులు.. అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కృపా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మన పూర్వీకులు మనం ఆరాధించవలసిన భగవంతుని నిరయం అని తెలిపారు. నేడు మనకు ఒక భాగ్యంగా విగ్రహ ఆరాధన మార్గం చాలా సులభంగా అందింది. భగవంతునితో సంబంధం కలిగి ఉండడానికే ఆలయాలు నిర్మించబడి ఉన్నాయి, కొన్ని సంవత్సరాలు గా మన పెద్దలు, మనము భగవంతుని ఆరాధనతో, భగవంతుని సేవతో, మన జన్మలు తరింప చేసుకుంటున్నము. ఈ క్రమంలో మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి శాసనసభ్యులు, ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, భక్తులు అందరినీ కలుపుకొని కూకట్‌పల్లి గ్రామం లోని 437 ఏళ్ళ చరిత్ర కలిగిన శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి వారి ఆలయం నేడు సర్వ విధాల భగవంతుని నివాస యోగ్యమైన ఆలయంగా గోపుర మండప వస్త్రహాన ప్రాకారాదులతో పునః నిర్మింపబడినది. అందులో భాగంగా మాధవరం క కృష్ణా?రావు ఎమ్మెల్యే అప్తమిత్రుడు అయినటువంటి యలమంచిలి రాధకృష్ణ –థూన్నీ లక్ష్మీ దంపతులు

స్వామివారికి నాడు రథము, సోలర్ కైంకర్య, సహస్రదీ పారాధన మండపానికి, ఈ మూర్తింటి నిమిత్తమై రూ.లు సుమారుగా 30 లక్షలు అందించి మరల శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి వెండి ద్వారము కైంకర్యానికై సుమారుగా 25 లక్షలు అందించారు. ఈ విధముగా వారు మొత్తం సుమారుగా 55 లక్షల రూపాయల విరాళాలు అందిస్తున్నటువంటి సేవలు ఎంతో అభినందనీయం అదేవిధంగా గోదా అమ్మవారి వెండి ద్వారం నిమిత్తం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ధరణి రంఎ తులు, సుమారు 25 లక్షలు రూపాయలు విరాళంగా అందించారు. వీరి ఇరువురి కుటుంబాలకు సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులు మంగళాశాసనాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం..

అమ్మవారి పల్లకి సేవ

టైమ్స్ ఆఫ్ వార్త- మహబూర్

అమ్మవారి పల్లకి సేవ నోమవారం కనుల పండుకగా జరిగింది. శరన్నవరాత్రుల సందర్భముగా యువజన సంఘంవారు, గ్రామ సదిబొడ్డున నెలకొల్పిన దుర్గామాత మండపంనుండి, బస్ స్టాండ్ శుభాష్ నగర్ వరకు, దుర్గ మాలధారణ స్వములు, నవదుర్గామాత ఉత్సవవిగ్రహాన్ని పల్లకిలోఉంచి, ఊరేగింపు. పల్లకిని రంగురంగుల పూలతో అలంకరించారు. మహిళలు యువకులు, పెద్దవాళ్లను పాల్గొని మంగళహారతులతో అమ్మవారి పల్లకి సేవ కార్యాక్రమంలో పాల్గొన్నారు. మాల ధారణ స్వాములు అమ్మవారినామాలతో పాటలు పాడుతూ, అమ్మవారి పల్లకిని భుజాలపైనుంచి ఊరంత

పల్లకి సేవ నిర్వహించారు.కమిటీ సభ్యులు సర్వయ్య. నరేష్, విష్ణుగౌడ్, అనిల్ గౌడ్, రవణ రావు, రత్నాకర్, అనీల్, సందీప్, మనోహర్, సాయి ప్రదీప్, వినయ్, మాలధారణ స్వాములు, కందువదారణ స్వాములు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతి, యువకులు, పాల్గొన్నారు. బాలికలు దాండియా చూరులను ఆకట్టుకున్నది.

తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర స్థాయి రోలర్ ఇన్ లైన్ హాకీ అర్హత పోటీల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను హైదరాబాదులో నిర్వహిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ 11వ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ సలు మూలల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారానీ, స్కేట్ స్కేటింగ్ ఈవెంట్‌లు అక్టోబర్ 4వ ప్రారంభమయ్యాయి. రోలర్ ఇన్‌లైన్ హాకీ ఈవెంట్‌లు ఎంపికలు అక్టోబర్ 9 ,10 తేదీన జరుగుతాయని, 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ నుండి ఎంపికైన వారు డిసెంబర్ నెలలో కరాటక, తమిళనాడులలో జరిగే నేషనల్స్‌లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోలర్ స్కేటింగ్ అధ్యక్షుడు మాచర్ల రాజగోపాల్, జనరల్ సెక్రెటరీ ఎం రాయుక్కు కోచ్ , సత్యం మెదలగు వారు పాల్గొన్నారు.

అర్హత: అన్ని ఆర్ఎస్ఎఫ్ఐ నమోదిత స్కేటర్లు ఈ ఎంపికల ట్రావెల్స్ లో పాల్గొనవచ్చు. 8 అక్టోబర్ 2024 వనస్థలిపురం స్కేటింగ్ రింకు లో అర్హత పత్రాలను సమర్పించాలి. రిజిస్ట్రేషన్ ల కోసం దయచేసి ,డబ్బూ డబ్బూడబ్బూ. తెలంగాణాస్టేట్.ఓఆర్జినే సంప్రదించండి. ఏదైనా ఇతర సమాచారం కోసం ఈ ఫోన్ నంబర్‌లను ఆర్చిత్ :మిస్టర్ మృదుల : 888 535 7333 రోలర్ అండ్ ఇన్ లైన్ హాకీ: మిస్టర్ సత్యం 95429 19225, మిగతా గేమ్స్: నవీన్ : 628 1111943 సంప్రదించగలరని తెలియజేశారు.

చింతకాని పిహెచ్సిలో బతుకమ్మ పండుగ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణలోని అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ సంబరాలు వైద్య ఆరోగ్యశాఖ చింతకాని పిహెచ్సి నందు ఐదవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. సిబ్బంది వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పీహెచ్సీ సిబ్బంది అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పండుగను నిర్వహించారు. ప్రతికళ్ళు చుట్టూ చేరి మహిళా సిబ్బంది అంతా పాటలు పాడుతూ సందడి చేశారు. ఈ సందర్భగా చింతకాని పిఎస్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అల్లాఫ్ మాట్లాడుతూ సాంప్రదాయక బద్దంగా వస్తున్న ఈ యొక్క పండుగను నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలియజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోపల్లె దవఖాన డాక్టర్లు వేణుమాధవ్, వెంకటేశ్వర్లు, సుప్రియ, సోయిల్ అనిల్,

మధు, శ్రీకాంత్, సూపర్వైజర్లు క ష్టపాలు,జ్యోతి రత్న ,రేచల్ పీరీందర్,యూ డి సి పల్లవి, ఉదయ్ , శ్రీను, సైదులు, రమ, ఏఎన్ఎంలు నరసమ్మ, సుజాత ,మందలింలో అన్ని గ్రామాలలోని సిస్టర్ లందరూ, ఆశలందరూ ఘనంగా కోలాటాలతోని ఆటపాటలతోని పాటలతోని బతుకమ్మ పండుగ ని నిర్వహించినారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజేష్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు చేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ .టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల

విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి సర్వంగ్ రావు తదితరులు ఉన్నారు.

ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ రాజేష్ గాంధీ హనుమంతు

ప్రజావాణికి 84 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజేష్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డికు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను

పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు చేసిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ – ప్రగతి నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కోటిదెర్ల వినోద్ కుమార్, నాని, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అమ్మవారి ప్రత్యేక పూజలో, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , అడబాల షణ్ముఖ ,మందలి అనిల్ ,పులంగ సుబ్బు, బిజెపి నాయకులు గున్నాల వినోద్, జి . వినోద్, సూరిబాబు, శ్రీను, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

4

మంగళవారం 08 అక్టోబర్ 2024

ఎడపల్లి శివారులో ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ ఆయిల్ చోరి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం లోని దుబ్బతాండ గ్రామ శివారులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైర్ ఆయిల్ చోరీచేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బ తండా గ్రామానికి చెందిన రైతులు భీమ్రానాయక్, సురేష్ శ్రీనివాస్ పంటపొలంలో వున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ధ్వంసం చేశారు. ఈవిషయమై రైతులు పోలీసులకు పిర్యాదు చేశారు. మండలంలో వరుస ట్రాన్సా ఫార్మర్ల దొంగతనాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడు ఎవరి ట్రాన్స్ ఫార్మర్ దొంగలు ధ్వంసం చేస్తారో నని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుండగులను త్వరగా పట్టుకొని వారిపై కఠినచర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులతో పాటు పోలీసులు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు కోరారు.

వస్తు సేవల నాణ్యత ప్రమాణాల ఉత్సవాలు ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలు ఉత్సవాలు అక్టోబర్ 7 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న క్రమంలో నిజామాబాద్ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై వైశ్య కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుడు నిత్య జీవితంలో కొనుగోలు చేసే వస్తువులు, సరుకులు, సేవలకు నాణ్యతా ప్రమాణాలు పూర్తి రక్షణగా ఉంటాయని, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల రక్షణ కార్యక్రమాలలో ప్రధాన పాత్ర వహిస్తున్నదని సాంబరాజు చక్రపాణి తెలిపారు. వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన పూర్తి వివరాలు, వినియోగదారులు (8) హక్కులు ప్రాధాన్యత వివరాలు గల పోస్టర్ ను నిజామాబాద్ అడిషనల్ మునిసిపల్ కమిషనర్ యన్. శంకర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., వస్తువుల నాణ్యతే కాకుండా, కార్పొరేషన్ సేవలు, ఆహార పదార్థాల నాణ్యత పరిరక్షణలో కార్పొరేషన్ ముఖ్య పాత్రున్నదని తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వినియోగదారుల సంఘాలతో కలిసి ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందూరు వినియోగదారులు సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెండోట్ అనిల్ కుమార్, సందు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యస్. వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, యన్. రమేష్ నిజామాబాద్ ఆరు డివిజన్ ఇంఛార్జులుగా 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ తెలిపారు.

మంగళవారం ఎదవిధిగా క్షౌరశాలల సేవలు

పట్టణ నాయి బ్రాహ్మణ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మంగళవారం నిజామాబాద్ నగరంలో క్షవరశాలల సేవలు యధావిధగా కొనసాగుతాయని పట్టణ నాయి బ్రాహ్మణ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడిల భూమేష్ తెలిపారు. ఈ సందర్భగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం క్షవరశాలలు (హెయిర్ కటింగ్ సెలూన్) సెలవు దినంగా పాటిస్తున్నాయని తెలుపుతూ దసరా పండుగ సందర్భగా వినియోగదారుల సౌకర్యార్థం ఈ మంగళవారం యధావిధిగా తెరిచి ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ విషయంపై అసోసియేషన్ కార్యవర్గం చర్చించి నిర్ణయం తీసుకుందన్నారు. పండుగ

సందర్భగా ప్రజలకు తమ సేవలను అందుబాటులో ఉంచేందుకు ఈ నిరయం తీసుకున్నామన్నారు. ఈ విషయాన్ని నగర ప్రజలు గుర్తుంచుకొని తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, కోశాధికారి మోతే తరుణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డిని సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ముప్పు గంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భగా నూతనంగా ఎన్నికైన ముప్పు గంగారెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక్రకంగా ఇరువురు ఎమ్మెల్యేలను గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఇన్నర్ వీల్ క్లబ్ మహిళలు సమాజానికి రథచక్రం లాంటివారు

- సమాజ సేవ సంస్కృతి సాంప్రదాయాలను నిర్వహించడం అభినందనీయం
- నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు మహిళలు సమాజానికి ఒక బలమైన రథచక్రంలా ఉన్నారని అనేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ మహిళల ఒక నిదర్శనం అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ శ్రీమలత అధ్యక్షతన ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో భూమా రెడ్డి కన్వెన్షన్ లో నిర్వహించిన బతుకమ్మ, దాండియా కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా మేయర్ మాట్లాడుతూ సమాజ సేవలో మేము సైతం అంటూ మహిళలు ఒక క్లబ్ గా సభ్యత్వాలు పొందడమే కాకుండా తమవంతు బాధ్యతగా ఊహించని రీతిలో సమాజానికి సేవలు అందించడం సూర్తిదాయకం అన్నారు. ఇందులో భాగంగా సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ఖరీదైన వ్యాక్సినేషన్ వంటి కార్యక్రమాలు ఉచితంగా నిర్వహించడం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాం న్నారు. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను సైతం ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, దాండియా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి సమాజానికి సూర్తిగా, పేదల పట్ల ఆత్మస్థైర్యంగా ఇన్నర్ వీల్ సేవలు మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. అయితే ఈ దసరా పండుగను పురస్కరించుకొని ఆ ఆదివారాత్రి ఆశ్రార్థాలలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఇందులో భాగంగా దాండియా బతుకమ్మ ఆడిన

వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల అందజేశారు. తదనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ ను ఇన్నర్ వీల్ క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి భూమా రెడ్డి కన్వెన్షన్ అధినేత భూమారెడ్డి గౌరవ అతిథిగా హాజరుకాగా కార్పొరేటర్ పొజన్న ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష అగర్వాల్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ వైష్ణవి, డాక్టర్ తేజస్విరెడ్డి, సభ్యులు అనుమ సుబేదార్, వైశాలి సుబేదార్, కావిర్తి అనిత, శీతల్ పోసి, ఆయుశ్రీ, సులోచన రాజి, సుజాత పాండు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో మార్కెట్ కమిటీ డబ్బులు

ఇతర జిల్లాలకు తీసుకెళ్లారు..

- సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఆ రూ. 8 కోట్లను తిరిగి తెచ్చేందుకు కృషి చేస్తాం
- రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో మార్కెట్ కమిటీ కి చెందిన సుమారు రూ.8 కోట్ల డబ్బులు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు ఉర్దూ అకాడమీ వైస్సన్ తహేర్ బిన్ హందాన్, వైస్సన్ అన్వేష్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూప తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్పా గంగారెడ్డి, వైస్ చైర్మన్ గా జంగిటి రాచుచందర్, పాలకవర్గ సభ్యులు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ%% గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డబ్బులు రూ.8 కోట్ల రూపాయలు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ

విషయమై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆ రూ.8 కోట్లు వెనక్కి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. గత 10ఏళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షే మమన్నారు. యువతకు నిరుద్యోగ కల్పనకై సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, సాసైటీ చైర్మన్ కాలాచంద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, నగేష్ రెడ్డి, భక్తవత్సలం (ధీప్తి), కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటపాటలతో కల్దుర్కి లో బతుకమ్మ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుగొమ్మ గా నిలిచి, విశ్వవ్యాప్త ఖ్యాతిని ఆర్జించింది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అందరూ ఎంతో సంబరంగా జరుపుకునే ఈ వేడుక ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతుంది. బతుకమ్మ పండుగను అరుశితమైన పూల ఉత్సవంగా, ప్రకృతిని పూజించే పండుగగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు రంగు రంగు పూలను తీసుకువచ్చి ప్రత్యేకంగా బతుకమ్మలను తయారు చేశారు. మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. వార వారల నుండి డప్పు వాయిద్యాల నడుమ మహిళలు బతుకమ్మలను నెత్తిన ఎత్తుకుని గ్రామ బస్టాండ్ వద్దకు చేరుకుని బతుకమ్మ పాటలు పాడుతూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం గ్రామ శివారులోని బొడ్డెమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఎడపల్లిలో కోయ సాంబశివరావు జన్మదినం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివాజీ విగ్రహ దాత, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు, కోయ సాంబశివరావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసీట్స్) నేత తృత్వంలో సర్వాహ్నార్ దివ్య సంజీవని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఎడపల్లి మండల కేంద్రంలో గల శ్రీ కాళికామాత మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు,నాయిని లక్ష్మణ్ గౌడ్, శివచైతన్య, బూత్ అధ్యక్షులు దాసుకం సాయిరెడ్డి, నాయకులు పాష్లాల గంగాధర్, మల్లెపూల సర్పంగ్,తడుగం రాకేష్ రెడ్డి,సిరిరెడ్డి రోహిత్, అనిరుధ్ గౌడ్,ఉరెది సందీప్ , వికేశానంద, బర్కపూర్ విఠల్,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్

ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఓబిసి మోర్చా నిజామాబాద్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో బిజెపి మెంబర్షిప్ డ్రైవింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పోలింగ్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కొరకు మెంబర్షిప్ డ్రైవర్ ను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో కచ్చితంగా 200 మంది సభ్యులను భారతీయ జనతా పార్టీలో చేరే విధంగా పోలింగ్ బూత్ సాయి నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రచ్చ సుదర్శన్, మాస్టర్ శంకర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇప్పాకాయల కిషోర్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదూరు నాగరాజు, అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, బిజెపి అర్బన్ అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, జిల్లా నాయకులు, మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల రక్తదానం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో బీజేపీ నాయకులు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోయ సాంబశివరావ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్త నిల్వ కేంద్రంలో బీజేపీ నాయకులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్, సనిశి రెడ్డి ఎన్నో మార్చా బండారి రవి, అనిల్, సాయి కృష్ణ, ప్రవీణ్, సుభాష్, చక్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ ఆనంద్ స్వామీపై పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన నర్సింగ్ ఆనంద్ స్వామిపై సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్లో పలువురు మైనారిటీలు పిర్యాదు చేశారు. మహమ్మద్ ముస్తాఫా నర్సింగ్ ఆనంద్ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నర్సింగ్ ఆనంద్ స్వామిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో జమామియా మసీద్ ఆరగలో మస్లిం మైనారిటీలు సమావేశమై,న్యాయ్ నిర్వహించి,మహమ్మద్ ముస్తాఫా నర్సింగ్ ఆనంద్ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు.తన సందర్భగా సోమవారం ముస్లిం మైనార్టీలు జమామియా మసీద్ నుండి న్యాలిగా ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని రూరల్ సీఐ విజయబాలు,ఎస్సై వంశీక్ష? రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈకార్యక్రమంలో (ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఖాన్,జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, (ప్రెసిడెంట్ జమా మసీద్ మహబూబ్, (ప్రెసిడెంట్ జమా మసీద్ అన్వర్, ఇమామ్ జమామసీద్ ముక్తి నజీర్, మైనార్టీ నాయకులు ముస్తక్, ఇజాజ్, సాదిక్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్, లయక్, హైమద్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి లో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పోలీస్ (ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి జి.పి.ఎస్. (ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సోమవారం పజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.

టైమ్స్ ఆఫ్ వార్త

5

తెలుగు దినపత్రిక

మంగళవారం 08 అక్టోబర్ 2024

నూతన ఎస్సై కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో సోమవారం విధుల నిర్వహణకై బదిలీపై వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన పోలీస్ స్టేషన్ సబ్ ఇన్పెక్టర్ నందర్ ను కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రు సత్యనారాయణగారు, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, బండవ్రతాపురం మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయికుమార్, ఇల్లంద కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు, గుండి కుమారస్వామి, దీకొండ ఉపేందర్, మీరగు రాజాలు, మెరుగు రమేష్, మెరుగు మహేష్, చిరుబోయిన సంపత్, బొక్కలగూడెం గ్రామస్తులు, అడ్డగట్టు రాములు, మదత ప్రజాంతో తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ పండుగ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడవల్లి

ఎడవల్లి మండలంలోని మంగళ పహాడ్, కుర్నపల్లి, జలంలు, పోచారం, జానకంపేట్, గ్రామాలలో సోమవారం మహిళా భక్తులు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.రంగురంగుల గున్న పువ్వులతో పాటు కాగితపు బతుకమ్మలను. ఆడపడుచులు చిన్నారి బాలికలు తమ వాకిళ్ళ ముందర బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ ఆటలు ఆడారు. గ్రామంలోని బతుకమ్మల్నీ దప్పు వాయిద్యాల మధ్య హనుమాన్ మందిరానికి చేరుకున్నాయి. అక్కడ మహిళా భక్తులతో పాటు ఆడపడుచులు చిన్నారి బాలికలు తమ వాకిళ్ళ నిమ్మా ఆటపాటలతో సందడి చేశారు.అనంతరం భాజా భజంత్రీల మధ్య మహిళలు భక్తులు చిన్నారులు బతుకమ్మలను తలపై పెట్టుకుని.స్థానిక చెరువులో నిమజ్జనం చేయడానికి బయలుదేరారు.చెరువు గట్టు పైన బతుకమ్మలన్ని పేర్చి.ఆటపాటలు పాడుతూ గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆడపడుచులకు మహిళా భక్తులకు చిన్నారులకు గ్రామ పెద్దలకు, ఏలాంటి ఇబ్బందులు కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.చెరువు కట్ట పైన లైటింగ్ ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాలను ముందుగని శుభ్రం చేయించారు. బతుకమ్మలను భక్తి శ్రద్ధతో నిమజ్జనం చేసేంతవరకు గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు. నిమజ్జనం చేసిన అనంతరం ఆడపడుచులు మహిళా భక్తులు చిన్నారులు గ్రామ పెద్దలు బతుకమ్మ పాటలు పాడుతూ తమ ఇళ్లలోకి చేరుకున్నారు. చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటు చేయడంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల రాంరెడ్డి, సురేష్, శ్రీనివాస్, రవి ప్రకాష్ రెడ్డి, ప్రేమ్ దాస్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్‌లో బతుకమ్మ సంబరాలు

అందరితో కలిసి బతుకమ్మ ఆడిన కమిషనర్ కల్మేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ బ్రైమ్

పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సంస్కృతి పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్ ఆవరణలో ఆంగరంగ వైభవంగా జరిగింది. బతుకమ్మ సంబరాలలో నిబ్బుంచిదికీ, కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాలలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ పోలీస్ నిబ్బుంచి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. బతుకమ్మల సు ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో ఆడుతూ ఐక్యత, సోదరభావం, ప్రేమను కలపి రంగరిస్తూ మానవహారం ఏర్పరిచి పాటలుపాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు,

వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు అనందంగా ఉందని తెలియజేశారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డి.సి.పి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఆర్మూడ్ ఏఎస్పి ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కుటుంబ సభ్యులు, పోలీస్ నిబ్బుంచి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

ఎస్సై బాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల స్థాయి కబడ్డీ క్రీడాపోటీలను జడ్.పి.హెచ్.ఎస్ జాజిరెడ్డిగూడెం లో అర్వపల్లి ఎస్సై బాలకృష్ణ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషిని మానసిక ఉల్లాసం తో పాటు మంచి గుర్తింపు తీసుకువస్తాయన్నారు. నైపుణ్యమైన క్రీడాకారులుగా తయారు చేస్తాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బింగి కృష్ణమూర్తి, ఎల్లంల కోమిరెల్లి, చింత సర్వయ్య, గొల్లలోయన అక్కులు, సర్పంగ వెంక

న్న, బోయపల్లి వీరయ్య, మేకల సత్యనారాయణ, మామిడి నాగరాజు, సోమయ్య, ఉప్పు సోమయ్య, గణేష్, నరేష్, నవీన్, లోకేష్, సాయి, వినయ్, మల్లేష్, సైదులు, సోమయ్య, పిళ్లబోలు, ప్రజలు,యువత పాల్గొన్నారు.

రూ.11,713.49 కోట్లు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, ఆదుళకంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహ ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు నిబ్బుంచికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో (ఏతతీ) శిక్షణ ఇప్పిస్తున్నట్లు సీఎం తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను తీర్చిదిద్దే పనులకు ఉద్దేశించిన ప్రత్యేక మౌలిక వసతుల పథకాన(ఎసఐఎస్)కి తెలంగాణకు అదనంగా రూ.23.56 కోట్లు విడుదల చేయాలని కోరారు.

పునర్విభజన సమస్య పరిష్కరించాలి

పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ 10లోని సంస్థల వివరాల (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటు న్నందున, వాటిలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర మంత్రి అమిత్ షాను సీఎం కోరారు.

29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలి

రాష్ట్రానికి 29 అదనపు ఐపీఎస్ పోస్టులను కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై వెంటనే రివ్యూ చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారమే ప్రభుత్వం రుణమాఫీ చేసింది

- ధరణి స్థానంలో నూతన వ్యవస్థను తీసుకువస్తాం
- ఉద్యోగాల పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు కల్పించింది
- రాబోయే రోజుల్లో బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి
- వేల్పూర్ మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- వేల్పూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా ముత్యం రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసిందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ప్రెసిడెంట్‌గా ముత్యం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా సర్పారెడ్డి వ్యవసాయ కమిటీ కార్యవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ తీరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విజ్ఞానభివృద్ధి చైర్మన్ అన్నేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భగా భోదన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిందని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ చేస్తానని ప్రజలకు మాట ఇచ్చి మోసం చేసిన కేసీఆర్, కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తుందని, మొదటి విడతలో 50,000, రెండవ విడతలు లక్ష రూపాయలు, మూడవ విడుదల లక్ష యాభై వేల రూపాయలు, నాలుగో విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని ఆయన వివరించారు. అక్కడక్కడ వివరాలు తప్పుగా ఉన్న రైతులని కొందరి మాత్రమే రుణమాఫీ కాలేదని, వాటిని కూడా పరిష్కరించే విధంగా అధికారులకు

బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన ధరణి వల్ల ఎంతో మంది రైతులు తమ భూమి కోల్పోయారని, ఒకరి భూమి మరొకరు పేరు మీదికి వచ్చిందని ఇరాంటి తప్పిదాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని పీటన్నిందికీ పరిష్కరించడానికి కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చామని, త్వరలోనే రుణమాఫీ కాని వారికి కూడా వివరాలు సవరించి రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. ధరణి వల్ల ఎంతో మంది రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కావున ధరణిని కూడా రద్దు చేస్తామని దాని స్థానంలో నూతన వ్యవస్థను తీసుకువస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు చదువుకునే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేయలేదని, నూతన కళాశాలలుగాను పాఠశాలలు గాని నిర్మించలేదని, ఉపాధ్యాయుల సౌకర్యం కూడా సరిగా కల్పించలేదని అసహనం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులను నియామకం చేసిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంటికొక ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ మోసం చేశాడని పది సంవత్సరాలలో ఉద్యోగాలు చేయనేలేదని కానీ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఎంతోమందికి ఉద్యోగాలు బాల్కొండ నియోజకవర్గంలో ప్రతి మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, పార్టీ నిరర్యాయికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని సుదర్శన్ రెడ్డి అన్నారు.

కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పనిసరి.. చైర్మన్ ఈరవత్రి అనిల్

ఈ సందర్భగా మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న పది సంవత్సరాలు బాల్కొండ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో కష్టపడి పని చేశారని వారి కష్టానికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని, అందులో భాగంగానే వ్యవసాయ కమిటీ అధ్యక్షునిగా మెండోర మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డిని, ఉపాధ్యక్షులుగా వేల్పూర్ మండల అధ్యక్షులు సర్పారెడ్డిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పార్టీ మారకుండా ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మండల అధ్యక్షులకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఎంతో మంది పార్టీలు మారినా నిజామాబాద్ జిల్లాకు అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ కార్యకర్తలకు ధైర్యాన్ని అందిస్తున్న భోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మా అందరికీ మార్గదర్శకులని, ఆయన బాటలోనే అందరం నడుస్తున్నామని ఆయన అన్నారు. మాకు ప్రభుత్వ హోదాలు వచ్చాయంటే అది కేవలం కార్యకర్తల కృషి వల్లనే అని, మానాల మోహన్ రెడ్డి గాని, తాహెర్ బిన్ హందన్ గాని, గడుగు గంగాధర్ గాని, నగేష్ రెడ్డి గాని అన్నేష్ రెడ్డి గాని పార్టీ మారకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ పది సంవత్సరాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎంతో పని చేశారని అందరికీ గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బిన్ హమ్ దాన్, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి, జిల్లా డిసిసి చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సి నర్సారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పిసిసి కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, కమ్మరపల్లి మండల అధ్యక్షుడు రవి, పెర్గట్ల అధ్యక్షుడు దేవా రెడ్డి, ముప్పల్ మత్యంరెడ్డి, భీంగల్ అధ్యక్షుడు స్వామి, భూక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, కుంట రమేష్, ముత్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు

స్వీకరించిన ముప్ప గంగారెడ్డి

ప్రమాణ స్వీకారం చేయించి అభినందించిన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఇదే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్ప గంగారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వ్యవహరించిన ముప్ప గంగారెడ్డికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు వహించాయి. ఈ సందర్భగా మాజీ మంత్రి, భోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే దాస్జోర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆయనకు బాధ్యతలను అప్పగించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నూతన కార్యవర్గాన్ని వెల్లడించి ప్రమాణ స్వీకారం చేయించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఈ విధంగా ఉంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్ప గంగారెడ్డి, వైస్ చైర్మన్ గా జంగిటి రామచందర్, పాలకవర్గ సభ్యులుగా రాజబింగం, వై. భాగ్యరెడ్డి, డి. రాజన్న, ఎం. మంగిత్య, జి. గంగారెడ్డి, వి. దేవకర్?, పి. ఇంద్రుడు, ఎన్. వెంకటేశ్వరరావు, కె. రఘువీర్, మహమ్మద్ తహసీ, జె. మల్లేష్, ఏ. నరేందర్ కుమార్, కె. రామకృష్ణ నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయి పేటలో ఆదివారం కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీల కార్యక్రమాన్ని జనతా పరపతి సంఘం అవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూరిచందర్, జనతా పరపతి సంఘం అధ్యక్షులు కెడల మల్లేశం హాజరై, ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు సభాధ్యక్షతన జరిగినది. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జక్కం రామాచార్య, ఎలుగు రవికుమార్, బొలిశెట్టి కమలాకర్, చిగిరి కుమారస్వామి, కేడల కరుణ, పోశాల మాధవి వ్యవహరించారు. ఈ పోటీలలో 12 గ్రూపులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్దుల బతుకమ్మ పండుగ రోజు (గురువారం) బెస్తం చెరువు వద్ద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలను ఉద్దేశించి కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు మాట్లాడుతూ... తెలంగాణలో మహిళలు పూలను పూజిస్తూ, బతుకమ్మ పూలలో భక్తిని చాటుతూ ఎంతో పవిత్రమైన పండుగగా జరుపుకుంటారు వరంగల్ జిల్లాలోని రంగసాయిపేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గత 28సంవత్సరాల నుండి మహిళలో దాగి ఉన్న స్త్రీజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పాటల పోటీలు దోహదపడతాయని నరసింహా రాములు అన్నారు జనతా పరపతి సంఘం అధ్యక్షులు కేడల మల్లేశం ప్రధాన కార్యదర్శి పోశాల మల్లికార్జున్ కోశాధికారి హనుమాన్ రమేష్ సేవాసమితి సభ్యులు బొల్లెపల్లి రాజు కత్తరపల్లి వేణు కొట్టే వినయ్ కుమార్ బొల్లెపల్లి పెద్దరాజు రాజశేఖర్ మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని మా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి, జనతా పరపతి సంఘం కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

దేవి మాత వద్ద ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని అజం గంజ్ ప్రాంతంలో గల దేవి మాత విగ్రహం వద్ద సోమవారం దేవిమాత కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన, నైవేద్యం అన్న ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భగా దేవిమాత ఉత్సవా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవి మాత ఆశీస్సులతో కరుణాకటాక్షాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి మాత కమిటీ అధ్యక్షులు పప్పెన్న, కార్యదర్శి మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు శంకర్, కమిటీ సభ్యులు రమేష్, సంజు, రాధాకృష్ణ, కిరణ్ కుమార్, నాని,రాజేశ్వర్, విగ్నేష్ ,రాజు, తదితరులున్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడవల్లి

ఎడవల్లి మండలంలోని ఛానాకాలన్ గ్రామంలో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లబించిందని ఎడవల్లి ఎసిఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు అందించిన సమాచారంతో మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. చనిపోయిన వ్యక్తి గత రెండు రోజులుగా కుర్నపల్లి దర్గా పరిసర ప్రాంతంలో భిక్షాటన చేస్తూ కనిపించినట్లుగా గ్రామస్తులు తెలియజేశారని,శవాన్ని ఎవరైనా గుర్తుపడితే వెంటనే ఎడవల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.

చెరువులను, మూసీని కాపాడొద్దా?

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. చెరువులు, మూసీ పునరుద్ధరణలో సామాన్యుల బలవుతున్నా రనీ, ఆక్రమణకు అధికారులు, బాధ్యులైన ఇతరులపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అంటేనే లేక్స్, పార్క్స్, రాక్స్ అని పేరుందని గుర్తు చేశారు. అలాంటి నగరంలో ఆ మూడు కట్టాలకు గురయ్యాయనీ, చర్యలు తీసుకోకుంటే కాలక్రమేణా కనిపించకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బెటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులు అన్నాక్రాంతం కాకుండా కాపాడుతామనీ, మూసీనీ ప్రక్షాళన చేస్తామని చెప్పిన గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని విమర్శించారు. హైదరాబాద్ నగరానికి మణిహారంగా మూసీ నదిని తీర్చిదిద్దాల్సుర్తే మా ప్రభుత్వ ఎజెండా తప్ప మా వ్యక్తిగత ఎజెండా లేనే లేదని భట్టి తెలిపారు. అన్నాక్రాంతమైన చెరువులు హైదరాబాద్ నగర ప్రజల ఆస్తి. మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తదితరులు మూసీ ప్రక్షాళన అవసరమన్నారని గుర్తుచేశారు.